## స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి

**విశాలాంధ్ర - రేణిగుంట :** భారతదేశంలో స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మొదటి గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని జులియన్ రాజు తెలిపారు. తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రేణిగుంటలోని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో మంగళవారం సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని అన్నారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారని సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసునన్నారు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని పేర్కొన్నారు. అలాంటి మహోనీయురాలిని స్మరించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు,కమిటీ సభ్యులు రమేష్, మునీంద్ర, విజయ పాల్గొన్నారు.

## విజయ భాస్కర్ రెడ్డి కలిసిన టిడిపి నాయకులు

**విశాలాంధ్ర - పెళ్లకూరు :** మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కేవీ నాయుడు నూతన సంవత్సరం సందర్భంగా విజయభాస్కర్ రెడ్డిని కలిసి సేవలతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. పెళ్లకూరు మండలంలో కలిసికట్టుగా పనిచేయాలంటే మీ యొక్క ఆశీర్వాదం ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని కె వి నాయుడు తెలియజేశారు. టిడిపికి మళ్లీ పూర్వ వైభవం రావాలంటే మీ యొక్క ఖుషి పెళ్లకూరు మండలానికి ఎంతో అవసరమని కె.వి నాయుడు తెలియజేశారు. కె.వి నాయుడుతో పాటు వెంపల్ల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి అందరూ ఏకధాటిగా కృషి చేయాలని కృషి చేస్తేనే చంద్రబాబు నాయుడు సీఎం అయ్యే అవకాశాలు ఉంటాయని ఇప్పుడు ఉండే పరిస్థితుల్లో ప్రస్తుతం అరాచక పరిస్థితుల్లో మనం ఉన్నాం దీని నుండి బయట పడాలంటే ప్రతి ఒక్కరూ టిడిపికి కృషి చేయాలని విజయభాస్కర్ రెడ్డి తెలియజేశారు. చంద్రబాబు నాయుడు సీఎం అయితే రాష్ట్రం బాగుపడుతుందని మళ్లీ సీఎం చంద్రబాబు నాయుడు చూడాలని రాష్ట్ర అభివృద్ధి బాటలో ప్రయాణించాలని విజయ్ భాస్కర్ రెడ్డి తెలియజేశారు.

## ఆశా కార్మికుల జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర- సత్యవేడు:** పుత్తూరు పట్టణంలో జనవరి పదవ తేదీన నిర్వహించనున్న ఆశా కార్మికుల జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సత్యవేడు నియోజకవర్గం ఏ ఐ టి యు సి నాయకుడు తరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సత్యవేడులో జిల్లా మహాసభలకు సంబంధించి కరపత్రాలను ఆయన ఆశా కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు కామ్రేడ్ మాట్లాడుతూ ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఇందుకోసం ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆశా కార్మికులకు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపచేయాలన్నారు. పుత్తూరులో జరగనున్న ఆశా కార్మికుల తిరుపతి జిల్లా తొలి మహాసభ విజయవంతం చేయడానికి ఆశా కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు నాగార్జున. ఆశ కార్మికులు వాణి మల్లిమ అంజాలి పుష్పలత విజయ తదితరులు పాలుగన్నారు.

## మీ కుటుంబ సభ్యుడిగా ఆశీర్వదించండి:ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి

**విశాలాంధ్ర-కోట:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు మీకుటుంబ సభ్యుడిగా భావించి మీమొదటి ప్రాధాన్యత ఓటువేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు.మండల పరిధిలోని కేశవరం చిట్టేడు గూడలి కోట గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని జగనన్న ప్రభుత్వం విద్యా వైద్యం వ్యవసాయం అనే మూడు కీలక అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందడుగు వేస్తుందని అందులో భాగంగా మొట్టమొదటగా విద్యకు ప్రాధాన్యతిస్తున్నారన్నారు. మీ బంధువులు,స్నేహితుల ద్వారా కూడా ఓటు వేయించి నా విజయానికి కృషి చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన సావిత్రి బాయి పూలే:చక్రాల ఉష

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యా ప్రదాత, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు సావిత్రి బాయి పూలే అని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు, ఉషోదయ ఫౌండేషన్ వ్యవస్థపకురాలు చక్రాల ఉష అన్నారు. తొట్టంబేడు మండలం శివనాథపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మొదట సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు అరుణ, ధనమ్మ, గాయిత్రి, విజయశ్రీ, జ్యోతి, ప్రియ, మంజు భార్గవిని సన్మానించారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ జ్ఞాన సముపార్జన ద్వారానే మానవుడు ఉన్నత స్థితిని సాధిస్తాడనే సావిత్రిబాయి పూలే సూక్తి ద్వారా మనమంతా ప్రేరణ పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు కూడా ఆమె ఎంతో కృషి చేశారని చక్రాల ఉష చెప్పారు. ఆమె సంఘ సంస్కర్తగా భర్త జ్యోతిభాపూలే మరణించిన సమయంలో తన భర్తకు తానే స్వయంగా చితిపెట్టి మరో విప్లవానికి తెరలేపారని చెప్పారు. ఇలాంటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన సావిత్రిబాయి పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆమె కోరుకున్నారు. మహిళా ఉఫాధ్యాయులను సన్మానించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగసత్య పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి బాయి పూలే

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అని బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప కొనియాడారు. సావిత్రి బాయి పూలే జయంతిని మంగళవారం డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ, మహిళా మోర్చా తిరుపతి జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాసింగ్ తదితరులు సావిత్రి బాయి పూలే సేవలను స్మరించుకుంటూ.ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ. 19వ శతాబ్దం ప్రారంభంలోనే మహిళలు విద్యావంతులు కావలసిన ఆవశ్యకతను గుర్తించి వారి యొక్క హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసిన గొప్ప దార్శనికురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. ఈమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. మహిళల కోసం నాడు వారు చేసిన పోరాటాల వలనే నేడు అన్ని రంగాలలో కూడా మహిళలకు ప్రాధాన్యత లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమణ రావు, సామాజిక సమరసత సభ్యులు సురేష్, శ్రీనివాస్, బీజేపీ కార్యకర్తలు మురళి, అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

### అంబేద్కర్ యువజన సంఘం గజ్జల మహేష్.

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :** నారాయణవనం మండలంలోని మంగళవారం ఉదయం మండల విద్యాశాఖ అధికారి భారతి ప్రధాన ఉపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరణ.సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అఖిల భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెలి మహేష్ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నారాయణవరం మండలం బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులను దుశాలలతో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు మహేష్ మాట్లాడుతూ బాలికలకు పాఠశాలల్లో ప్రవేశం నిషిద్ధం అని చెబుతున్న రోజుల్లోనే తన భర్త ప్రోద్బలంతో సావిత్రిబాయి పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భారతి హెడ్ మాస్టర్ శశికళా బాయ్స్ హై స్కూల్ హెడ్ మాస్టర్ ఆనందబాబు ,పెద్ద ఎత్తున సంఘసభ్యులు అయిదు వందలమంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలలో తిరుపతి ఎంపీ గురుమూర్తి

**విశాలాంధ్ర- తిరుపతి:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆడిటోరియం లో వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలలో 2,67,527 మంది పెన్షన్ దార్లకు సంబందించిన డెబ్బై నాలుగు కోట్ల ఏడు లక్షల అరవై మూడువేల ఏడు వందల యాభై రూపాయల నమూనా చెక్కును అందజేశారు. ఈ నెల నుంచే పెన్షన్ 2500 వందల నుంచి 2750 రూపాయలకి పెంచిన విషయం అందరికీ విధితమే.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, తిరుపతి శాసనసభ్యులు కరుణాకర్ రెడ్డి, చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలం, మేయర్ శిరీషా, కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, తిరుపతి మునిసిపల్ కమిషనర్ అనుపమ అంజలి పాల్గొన్నారు.

## దేశం గర్వించగల గొప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి:కిలివేటి సంజీవయ్య

**విశాలాంధ్ర - నాయుడుపేట :** నాయుడుపేట మండలప్రజాపరిషత్ కార్యాలయం నందు మంగళవారం నూతనంగా మంజూరు కాబడిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కిలివేలు సంజీవయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం గర్వించగల గొప్పముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనిఅన్నారు.సంక్షేమ పథకాల అందించడంలో కులం, మతం, రాజకీయం చూడలేదని ఒక పేదరికమే ప్రామాణికంగా ముందుకెళ్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ పింఛన్లను తొలగించ లేదని రాజకీయ పక్షాలు పనిగట్టుకుని చేస్తున్న ప్రచారం మాత్రమేనని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో 38333 పెన్షన్లు గతంలో ఉండగా కొత్తగా 1274 పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. నాయుడుపేట మండల పరిధిలో 148 కొత్త పెన్షన్లు నేడు లబ్ధిదారులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.తన తండ్రి 70 రూపాయలు ఇస్తున్న పింఛను అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.200 చేసిన ఘనత అయితే ఆయన కుమారుడిగా నేడు 250 లెక్కన ప్రతి ఏటా పెంచుతూ పోతూ రానున్న సంవత్సరంలో రూ.3000 వరకు అందించనున్నారని అన్నారు. గతంలో పింఛన్ల కోసం క్యూలో నిలబడి బాధలు పడే వారిని , నేడు ఆ పరిస్థితి లేదని ఆత్మగౌరవంగా ఇంటి వద్దకే అందిస్తున్నారని అన్నారు. చిన్న పొరపాటుకుకూడా తావులేకుండా, అర్హతగల పేదలకు పింఛన్లు అందించడం జరుగుతుందని ఒకవేళ పొరపాటు జరిగినా ప్రతి ఆరునెలలకు ఒకసారి పరిశీలనచేసి, అర్హతగల వారికి పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, మండలఅధికారులు,లబ్ధిదారులు,పార్టీకార్యకర్తలు పాలొన్నారు.

## అక్రమసంబంధమే హత్యకు కారణం: డిఎస్పి

**విశాలాంధ్ర - నాయుడుపేట :** నాయుడుపేట పట్టణపరిధిలో నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలలో జరిగిన హత్య పట్టణంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రెండురోజుల వ్యవధిలోని ఆ హత్యకేసును నాయుడు పేట పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. కళ్యాణం చేసుకుని పిల్లాపాపలతో కలిసి జీవించాల్సిన మహిళలు క్షణికానందాలకోసం భర్తలతో సంభందాలు తెంచుకుని అక్రమ సంబంధాలను పెంచుకొని జీవిస్తున్న మహిళలు ఎందరో... వారిలో ప్రియుడితో కలిసి భర్తలను చెపుతున్నవారు కొందరైతే...మరికొంత మంది మహిళలు రక్తంపంచుకొని పుట్టిన అన్నదమ్ములనే కోల్పోతున్నారు.అక్కతో అక్రమసంబంధం పెట్టుకుని,4ఏళ్లుగా ఆమెను దాచి,మాఅక్క యెక్కడుంది అని ప్రశ్నించినందుకు తమ్ముడును 15కత్తిపోట్లు పొడిచి హత్యచేసిన దారుణమైన సంఘటన తిరుపతి జిల్లా నాయుడుపేటలో చోటుచేసుకుంది. పూటుగా మధ్యతాగి, పథకంప్రకారం హత్యచేశారు.హత్య చేసిన ఐదుగురు ముద్దాయిలను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి వివరాలను వెల్లడించారు. నాయుడుపేట డిఎస్పి రాజగోపాల్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు, నాయుడుపేటపట్టణంలోని అమరాగార్డెన్ కు చెందిన శ్రీనివాసులు, గీతమ్మలకు ముగ్గురు సంతానం కాగా పెద్ద కుమార్తె నవ్యకు 10 సంవత్సరాలక్రితం వివాహం చేశారు. నవ్య భర్తనువదిలి,తల్లిదండ్రులవద్దనే జీవనం చేయసాగింది, ఈక్రమంలోనే పేయిల హరి అనే యువకుడితో నవ్య కు అక్రమసంబంధం ఏర్పడింది.హరి 4 క్రితం నవ్యను తీసుకెళ్లి గోప్యంగా దాచి సహజీవనం సాగిస్తున్నాడు .ఈక్రమంలో నూతన సంవత్సర వేడుకల్లో నవ్య సోదరులైన వెంకటేష్,నరేంద్రసాయి ఇరువురు హరి ని మాఅక్క నవ్య ను ఎక్కడ దాచావంటూ గట్టిగా నిలదీశారు. దీంతో ఆగ్రహించిన హరి, అతనిసోదరుడు గిరి, వీరి మిత్రులైన గుర్రం శ్రీనివాసులు,మద్దూరు సునీల్, మైనర్ సురేంద్రకుమార్ లు పథకం ప్రకారమే వెంట తెచ్చుకున్న కత్తితో వెంకటేశ్వర్లను పీకకోశారు.ఎక్కడ బ్రతికిపోతాడోనని భయంతో విచక్షణారహితంగా ఛాతీపై 15 కత్తిపోట్లు పొడిచి అతిదారుణంగా హత్యచేశారు.అడ్డుకోబోయిన మృతుడి తమ్ముడు నరేంద్రసాయిని తలపై బలంగాకొట్టడంతో ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నాడు.పోలీసులు రోజుల వ్యవధిలోనే కేసును ఛేదించి, హత్యకు కారణమైన వారిని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవజాతికి జగనన్న మహనీయుడనే భావన ప్రజల్లో ఉంది:ఉప ముఖ్యమంత్రి

**విశాలాంధ్ర - తిరుపతి :** మాట తప్పని మడమ తిప్పని నేతగా మన జగనన్నకు ప్రజల్లో మానవజాతికి మహనీయుడుగా పేరు ఉన్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ కె నారాయణస్వామి అన్నారు.మంగళవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజమండ్రి నుండి వైయస్సార్ పింఛను కానుక పెంచిన మొత్తాన్ని కొత్త పింఛన్లను ప్రారంభించగా, స్థానిక ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లాస్థాయి పింఛన్ల కానుక పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి అతిథులుగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ గురుమూర్తి, శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి , ఆదిమూలం, నగర మేయర్ డాక్టర్ శిరీష, జిల్లా కలెక్టర్, నగరపాలక కమిషనర్ అనుపమ అంజలి , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను మాట్లాడే అవకాశం అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ఇవ్వనందున సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను , వారి పడే బాధలు స్వయంగా చూసి తెలుసుకుని సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాలకు వెళుతుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మానవజాతిలో మహనీయుడు అనే భావన ప్రజల్లో వచ్చిందని అన్నారు. సంక్షేమ పథకాల అందించడంలో కులం మతం రాజకీయం చూడలేదని ఒక పేదరికమే ప్రామాణికంగా చేసుకున్నారని అన్నారు. పేదలే పవిత్రంగా భావించి మేనిఫెస్టో లో చెప్పిన విధంగా అమలు చేసి చూపించారని అన్నారు. తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ పింఛన్లను తొలగించ లేదని రాజకీయ పక్షా లు పనిగట్టుకుని చేస్తున్న ప్రచారం మాత్రమేనని అన్నారు. 16 సంవత్సరాల ముందు 50 రూపాయలు ఇస్తున్న పెన్షన్ ఏకంగా 200 చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు వైయస్ రాజశేఖరరెడ్డి అమలు చేశారు. ఆ తరువాత ప్రభుత్వాలు వాటిని విస్మరించారని అన్నారు. ప్రజా సాధికార త పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రతిరోజు 25 వేల మందితో మాట్లాడి గుర్తించిన ప్రజా సమస్యలకు పెద్దపీటవేసి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు 3 లక్షల 11 వేల కోట్లు ఖర్చు చేస్తే , అందులో 1 లక్ష 86 వేల కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి దేనని అన్నారు. గతంలో అర్హత లేని వారికి పింఛన్లు మంజూరు చేశారని ఇప్పుడు పారదర్శకంగా అమలు చేస్తున్నారనేది గమనించాలని అన్నారు. ఒక్క తిరుపతి నియోజకవర్గంలోనే దాదాపు 900 కోట్ల రూపాయలను పేదల ఖాతాలకు జమ చేశారని అన్నారు. ఎన్నికల్లో జగ న్ మోహన్ రెడ్డికి కోటి మంది ఓట్లు వేస్తే , నేడు 2 కోట్ల 10 లక్షల మందికి ఓట్లు ,కులం , మతం చూడకుండా పథకాలను అందిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో 20 శాతం మంది కోటీశ్వరులను చూడడం లేదని 60 శాతం మంది పేదల కు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అభాగ్యులకు అండగా నిలిచే నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. తన తండ్రి 70 రూపాయలు ఇస్తున్న పింఛను అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.200 చేసిన ఘనత అయితే ఆయన కుమారుడిగా నేడు 250 లెక్కన ప్రతి ఏటా పెంచుతూ పోతూ రానున్న సంవత్సరంలో రూ.3000 వరకు అందించనున్నారని అన్నారు. ప్రజా హృదయ నేత జగన్మోహన్ రెడ్డి 39 లక్ష లు ఇస్తున్న పెన్షన్లను రెండింతలు చేసి నేడు 68 లక్షల మందికి పైగా ఐదు రెట్లు పెంచి అందిస్తున్నారని అన్నారు.తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన మేనిఫెస్టో మేరకు తన మూడున్నర సంవత్సరాల పరిపా లనలో 98% మేరకు అమలు చేశారని అన్నారు. గతంలో పింఛన్ల కోసం క్యూలో నిలబడి బాధలు పడే వారిని , నేడు ఆ పరిస్థితి లేదని ఆత్మగౌరవంగా ఇంటి వద్దకే అందిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛను అందించేలా ఒకటికి రెండుసార్లు క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. నేడు పింఛను పెంచడం అనేది ఒక పండుగ లా ఉందని అన్నారు. చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా అర్హత గల పేదలకు పింఛన్లు అందించడం జరుగుతుందని ఒకవేళ పొరపాటు జరిగి నా ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరిశీలన చేసి అర్హత గల వారికి అందిస్తున్నామని అన్నారు. పింఛన్ల విషయంలో తీసేస్తున్నారని ప్రచారం జరుగుతుండడంతో గౌరవ తిరుపతి శాసన సభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నివేదించడం తో మరింత పగడ్బందీగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారని ఏ ఒక్కరికి నిలుపుదల కాలేదని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు ప్రతి సంవత్సరం పెంచుతూ పోతూ నేడు రూ.2750 /-అందించడం శు భ పరిణామమని అన్నారు.జిల్లాలో వైయస్సార్ పెన్షన్ కానుక వివరాలు ఇలావున్నయని వివరించారు.చంద్రగిరి నియోజక వర్గంలో గతంలో ఇస్తున్న పింఛన్ల సంఖ్య 43,161 కాగా కొత్త పింఛన్లు 1333 , గూడూరు నియోజకవర్గం లో 38768 ం1303, నగరి నియోజకవర్గం 14555ం404, సత్యవేడు నియోజక వర్గంలో 41610ం1100, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 40600ం1274, సూళ్లూరుపేట నియోజకవర్గం లో 38333ం1274, తిరుపతి నియోజకవర్గంలో 21118ం734, వెంకటగిరి నియోజక వర్గంలో పాత పింఛన్లు 21312 కాగా కొత్తవి 648 జిల్లాలో మొత్తం పాత పింఛన్లు 259457 కాగా కొత్తగా 8070 మందికి మొత్తం 267527 మందికి రూ. 74,07,63,750/- లబ్ది కలిగింది. ఈ కార్యక్ర మంలో పీడీలు డిఆర్డిఏ , డ్వామా జ్యోతి, రాధమ్మ, పాలక డిప్యూటీ కమి షనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, కార్పొరేటర్లు, పింఛను లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే - ఒక మహోన్నత శిఖరం

**విశాలాంధ్ర- శ్రీకాళహస్తి :** ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు, బలహీన వర్గాల ఆదినాయకుడు మరియు మొట్టమొదటి 'మహాత్మా' బిరుదాంకితుడు స్వర్గీయ జ్యోతిబా పూలే సతీమణి శ్రీమతి సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం, భరద్వాజ తీర్థానికి వెళ్ళే దారిలో గల కంచి కామకోటి పీఠాధిపతి వారి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు పండ్లు మరియు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల్ రవి మాట్లాడుతూ సాంఘిక దురాచారాలపై అలుపెరుగని పోరాటాలు చేసి పలు సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తిగా, మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలిగా పూలే భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన స్థానం సంపాదిం చుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బీమాల మునికృష్ణ, చక్రాల ఉషా, డిల్లీ బాబు, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కన్నావరం హరిబాబు, యం.యస్.రెడ్డి, వజ్రం కిషోర్, యాదగిరి, భాస్కర్, మణి, దిలీప్, మణి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ స్థానిక ఆలయాల్లో చక్రస్నానం

**విశాలాంధ్ర - తిరుమల :** వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టీటీడీ స్థానిక ఆలయాలలో మంగళవారం శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం ఉదయం 7 నుండి 9 గంటల మధ్య శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌కు వేడుకగా తిరుమంజనం, అనంతరం చక్రస్నానం నిర్వహించారు. విశేషంగా భక్తులు పాల్గొన్నారు.శ్రీనివాసమంగాపురంలో .శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు చక్రత్తాళ్వార్ కు శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహిం చారు. అప్పలాయగుంటలో.అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఉదయం 7 నుండి 8 గంటల వరకు స్నపన తిరుమంజనం, అనంతరం చక్రస్నానం నిర్వహించారు.

## విద్యుత్ ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**విశాలాంధ్ర -ఓజిలి:** మండలంలోని ఆర్మీనిపాడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు విద్యుత్ ప్రమాదంలో గాయాలైనట్లు ఆలస్యంగా తెలుగులోనికి వచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం 31వ తేదీ రాత్రి ఆర్మీని పాడు గిరిజన కాలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అడవి జింకలను, పందులను వేటాడేందుకు డిసెంబర్ 31వ తేదీ శనివారం రాత్రి ఆర్మీనిపాడు నుండి భువనగిరి పాలెం పొలాల వరకు అడవి జంతువులను వేటాడుకుంటూ పోయారు. భువనగిరి పాలెం గ్రామ సమీపంలో నిమ్మ తోట దగ్గర అక్రమంగా భూమికి దగ్గర్లో విద్యుత్ కనెక్షన్లతో బైండింగ్ వైరు తీసియున్నారు. జంతువులను వేటాడేందుకు బయలుదేరిన ఈ ముగ్గురు వ్యక్తుల లో విద్యుత్ వైర్లకు ఒకరు చిక్కుకొని తనకులాడుతూ అరుపులు కేకలు వేయడంతో సమీపంలోని నిమ్మ తోటల్లో కాపలా ఉన్న పలువురు వ్యక్తులు ఆ కేకలు విని విద్యుత్ ఆపివేయడంతో ఆ ఒక్క వ్యక్తి ప్రమాదం నుండి బయటపడ్డాడు. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు శరీరం కాలగా మరొక వ్యక్తి అనిపించడం లేదని పలువురు తెలియజేస్తున్నారు. కనిపించని వ్యక్తి ఏమయ్యాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమ విద్యుత్ కనెక్షన్లను అరికట్టే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై ఓజిలి ట్రాన్స్కో ఏఈ ని విశాలాంధ్ర వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారిస్తే అక్రమంగా విద్యుత్ వైర్ ను తీసిన వ్యక్తులు బయటపడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం.

## శరవేగంగా కాలభైరవ క్షేత్రం కుంభాభిషేకం పనులు

### పనులను పరిశీలించిన చైర్మన్ అంజూరు

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** వేదం గ్రామ పంచాయతీలో శ్రీకాళహస్తి దేవస్థానము అనుబంధాలయం భైరవకోనలోనీ కాలభైరవ క్షేత్రం కుంభాభిషేకం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మంగళవారం కుంభాభిషేకం పనులను దేవస్థానం ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానము అనుబంధాలయం భైరవకోనలోనీ కాలభైరవ క్షేత్రంను నూతనంగా 18 లక్షలతో పది అడుగుల సిమెంటు రోడ్డుని, ఆలయ ప్రకారం చుట్టూ స్టీల్ గ్రిల్ కాలభైరవ క్షేత్రాన్ని, ఆలయాన్ని సుందరీకరణగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లోపల కాలభైరవ క్షేత్రంకి కుంభాభిషేకం పనులు కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండ సభ్యులు పసల సుమతి దేవస్థానం ఇంజనీరింగ్ సిబ్బంది డిఇ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్, పవన్, ఆలయ అర్చకులు మోహన్ శర్మ, కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య, వైసిపి నాయకులు భాస్కర్ ముదిరాజ్, పసల కుమారస్వామి, భార్గవ్, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నట్టేట ముంచింది వైసిపి ప్రభుత్వం

**విశాలాంధ్ర - పెద్దపంజాణి :** మండలంలోని బట్టందొడ్డి పంచాయతీ గ్రామాల్లో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పర్యటించారు ఆయనకు బట్టం దొడ్డి పంచాయతీ గ్రామాల్లోని ప్రజలు హారతులతో నీరాజనం పట్టారు అనంతరం ఆయనకు గజ పూలమాలల తో స్వాగతం పలికారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుండి పంచాయతీ గ్రామాల వరకు రైతులను ప్రజలను పూర్తిగా మోసం చేసి ప్రజలను మభ్యపెట్టి అభివృద్ధిని పాతాళానికి తొక్కేసిన ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వమని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి ధ్వజమెత్తారు మా ప్రభుత్వ హయాంలో ఈ పంచాయతీ లో బనకం దొడ్డి నుండి దాసర్లపల్లి మీదుగా శంకరరావుపేట పుంగనూరు రోడ్డు వరకు దాదాపు రెండు కోట్ల 44 లక్షల రూపాయల రోడ్లను మంజూరి చేస్తే ఆ రోడ్డు పని పూర్తయి ఇంతవరకు రోడ్డు పని కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వలేని దుస్థితికి ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే కృష్ణాపురం నుండి గడ్డం వరకు రోడ్డు శాంక్షన్ అయితే పూర్తిగా గాలికి వదిలేశారని ఆయన అన్నారు నియోజకవర్గంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కోట్ల రూపాయలు వెచ్చించి పనులు తీసుకొస్తే ఈ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన అన్నారు పక్కనే ఉన్న హంద్రీనీవా కాలవలో ఒక చుక్క నీరు కూడా తీసుకురాకపోవడం ఈ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం అని మండిపడ్డారు ఇలానే ఇప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ ఇవ్వండి మీకు కిరీటం పెడతానని రాష్ట్ర ప్రజలను పూర్తిగా మోసం చేశారని అన్నారు ఉద్యోగులకు ప్రతినెల సక్రమంగా వారికి జీతాలు అందించలేకపోతున్న చేతకాని ప్రభుత్వం ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన ఎద్దేవా చేశారు డీజిల్ పెట్రోల్ ధరలు పక్క రాష్ట్రాల కంటే ఆంధ్రాలో 10 నుంచి 12 రూపాయలు పెంచి ప్రజలను దోచేస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం అన్నారు ఈ ప్రభుత్వం ఇలాగే కొనసాగితే ఈ రాష్ట్రాన్ని కూడా అమ్మేస్తారని ఎన్నికలు సమీపిస్తున్న సమయం ఆసన్నమైంది ఈ ప్రభుత్వాన్ని వెంటనే సాగనంపాలని రాష్ట్రం బాగుపడాలంటే ప్రజలు తెలుగుదేశం పార్టీ గెలిపించి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పదంలో నడిపిస్తారని పలమనేరు నియోజకవర్గం లోని ప్రతి మండలంలోని గ్రామాలకు అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు కృషి చేస్తానని ఆయన ప్రజలకు గట్టి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనంద్ కుమార్ రోజా కృష్ణారెడ్డి పగడాల ప్రవీణ్ కృష్ణారెడ్డి వేణుగోపాల్ నాయుడు ముబారక్ టిడిపి నాయకులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగాల నియమకాలు నోటిఫికేషన్

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్** పుత్తూరు పట్టణ ప్రాంతంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పుత్తూరు పరిధిలో గల పుత్తూరు వడమాల పేట రామచంద్రపురం మండలంలో ఖాళీగా ఉన్న వివిధ అంగనవాడి ఉద్యోగాలు నిమ్మకాలకు నోటిఫికేషన్ పుత్తూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అంగన్వాడి నియమకం కొరకు జిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ప్రోఫోరాలో ప్రకటన వెలువడిన తేదీ 02. 01 2023 నుండి 7. 01. 2023 వరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవచ్చు దరఖాస్తులను సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పుత్తూరు కార్యాలయంలో నుండి పొంది తిరిగి సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం సమర్పించి రసీదు పొందవలెను అంగన్వాడి కార్యకర్త మినీ అంగనవాడి కార్యకర్త మరియు అంగనవాడి సహాయకులు పోస్టు కొరకు దరఖాస్తు చేసుకునే వారు పదవ తరగతి ఉత్తర్వులు అయినా ఉండవలెను పుత్తూరు రూరల్ మండలం రామచంద్రపురం పెద్ది నాయుడు కండ్రిగ టీవీ సఫార్లు మినీ అంగన్వాడి పూలమ్మ నాయుడు కండ్రిగ మినీ అంగన్వాడి రాయల చెరువు చిన్న రాజు కుప్పంగ ఎగువతిరుమల కుప్పం రాయలచెరువు దక్షిణపు కండ్రిగ చిత్తనూరు అన్నిచెరువు గడ్డమీద పాత కనుల వారు పల్లి తోరూరు భవన్ నగరు దరఖాస్తులను తీసుకోపోటకు ప్రారంభం తదితర గ్రామంలో ఆ మండలంలోని ఖాళీగా ఉన్న మినీ అంగన్వాడి సెంటర్లకు అర్హులైన వారు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

## వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ విజయ్ చందర్ ఆధ్వర్యంలో ఆశాడే సమావేశం మంగళవారం జరిగినది.డాక్టర్ విజయ చందర్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు విటమిన్ ఏ సప్లమెంటేషన్ ప్రాముఖ్యత గురించి ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం గురించి రిజిష్టర్లు రికార్డులు సక్రమంగా నిర్వహించి మందులు అందుబాటులో పెట్టుకోవాలని తెలిపారు.డాక్టర్ శాలిని మాట్లాడుతూ కిల్కారి మరియు మొబైల్ అకాడమీ లాంచింగ్ లోని మాతా శిశు సంరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించినారు. సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ నవజాత శిశు సంరక్షణ సేవలు కోవిడ్ నిబంధనలు నివారణ సీజనల్ వ్యాధులు నిర్వహణ పరిసరముల పరిశుభ్రత గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అనురాధ సూపర్వైజర్లు గోపి, పుష్పలత ఎం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కలసి పని చేద్దాం:ఎంపిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు కూడా కలసి పని చేద్దామని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. మంగళవారం సచివాలయ సిబ్బంది ఎంపీపీని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు కూడా సహకరించినప్పుడే మండలం అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. సచివాలయాల పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో భాగంగా ఎంపీపీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి వ్యక్తిగత కార్యదర్శి సుబ్రమణ్యం, రమేష్బాబు, శేషాద్రి, ఎంపీడీవో మోహన మురళీ,కొల్లాగుంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు ఐదు వార్డులలో వైయస్సార్ పింఛన్ కానుక పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఒకటవ సచివాలయ పరిధిలో ఉన్న 4'5 వార్డులలో వైయస్సార్ పెన్షన్ కానుకలను మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మంగళవారం రోజున లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ వృద్ధులు వితంతువులు వికలాంగుల పరిస్థితిని చూసి రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇస్తున్న 2500 పెన్షన్ ను 250 రూపాయలు అదనంగా పెంచి 2750 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం చైర్మన్ అలీమ్ భాష ను కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ను కౌన్సిలర్లు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జయ భారతి కమలమ్మ సచివాలయ కన్వీనర్ నాగరత్నమ్మ వైసీపీ నాయకులు బాలు రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: సావిత్రి బాయి పూలే 192 వ జయంతి ని పురస్కరించుకొని చిత్తూరు జిల్లా బిసి సంక్షేమ సంఘం అద్యక్షులు బుసా నాగరాజగౌడ్ ఆధ్వర్యంలో బంగారుపాళ్యం బిసి సంక్షేమ సంఘ కార్యాలయంలో సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు తో పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బంగారు పాళ్యం యస్సి బిసి. హాస్టల్ లోని బాలికల కు విద్యాసామాగ్రి వితరణ చేయడమైనది.ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా గౌడ్ సంఘం అద్యక్షులు క్రిష్ణమూర్తిగౌడ్, జిల్లాబిసి ఉద్యోగుల సంఘం అద్యక్షులు లక్ష్మీ పతియాదవ్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి , బిసి సంఘం నాయకులు బుసా జనార్ధన్ గౌడ్, పూతలపట్టు నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం ప్రదాన కార్యదర్శి లేబాకుల మురళి, ఉపాధ్యక్షులు రెడ్డప్ప, నలగాంపల్లి సర్పంచ్ షీభా స్వామిదాస్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లప్ప, బంగారుపాళ్యం మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెరుగు నాగరాజయాదవ్, ప్రదాన కార్యదర్శి తాళ్ల ఆనందకుమార్, బిసి నాయకులు ఉమాపతి, వి.బాబు, బాంబే నయింబాషా పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ

విశాలాంధ్ర -కుప్పం: పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డులో కౌన్సిలర్ జగన్ అర్హులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ దారులకు రూ. 250 పెంచి రూ. 2750 , పెన్షన్ లబ్దిదారులకు నూతన వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక పథకం ద్వారా వృద్ధాప్య, వితంతు పెన్షన్, అంగ వైకల్యం పెన్షన్, డయాలసిస్ పెన్షన్ లను మొదటి వార్డులో అందజేయడం జరిగిందని కౌన్సిలర్ జగన్ తెలిపారు. పెన్షన్ కానుక పథకం కు అర్హులైన వారు మా దృష్టికి తీసుకొస్తే పెన్షన్ ను మంజూరు అయ్యేలా కృషి చేస్తామని వార్డు ప్రజలకు కౌన్సిలర్ జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులను సన్మానించిన సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలోని సచివాలయ సిబ్బంది మంగళవారం నాడు తాసిల్దార్ బాబు ఎంపీడీవో విద్యావతి ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజును జడ్పిటిసి అనుబలగన్ను శాలువలతో సన్మానించి వారికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వితరణ

విశాలాంధ్ర -చిత్తూరు : ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వలు పాతశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇతర వసమాగ్రిని ఉచితంగా అందజేశారు. కొత్త ఆంగ్ల సంవత్సరం రోజున పూల బొకేలు శాలువలు వద్దంటూ దీనికి బదులుగా పిల్లలకు ఉపయోగపడే నోటు పుస్తకాలు పాఠ్యాంశ వస్తువులను తీసుకురావాలని ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ఇచ్చిన పిలుపు వందలాదిమంది విద్యార్థులకు బాసటగా నిలిచారు తన అభిమానులు, పార్టీ కార్యకర్తలు బహుకరించిన పిల్లలకు ఉపయోగపడే నోటు పుస్తకాలు బ్యాగులు వాటర్ బాటిల్ ఇతర పాఠ్యాంశం వస్తువులను మంగళవారం విజయనందరెడ్డి చిత్తూరు నగరంలోని ప్రభుత్వ పాతశాలలకు పంపిణీ చేశారు దాదాపు 800 మంది విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిను తన కార్యకర్తల చేతుల మీదుగా పాతశాలలకు అందజేశారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా ఉన్న రోగులకు వేడినీటి ఫ్లాస్కులను, మాస్కులు, శానిటైజర్ లాంటి వస్తువులను సైతం పంపిణీ చేశారు.

## పుర వీధుల్లో ఊరేగిన శ్రీ వేణుగోపాలుడు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలో వేలసి వున్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ద్వాదశిని పురస్కరించుకుని మంగళవారం పుర వీధులలో ఊరేగారు.ఈ సందర్భంగా స్వామి వారిని అర్చకులు నారాయణదాసరి, గోపాలాచారి వేరుజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, అర్చన, తోమాల వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు, ఆనంతరం ఉభయ దేవేరులతో పాటు శ్రీవేణుగోపాలుడుని పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో ప్రత్యేకంగా అలంకరించి తిరుచివాహనంపై వేంచేసి మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింట కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేష్బాబు, టీటీడి ఆలయ అధికారి సురేష్ కుమార్ షరాబ్ గణేష్, టీటీడీ సిబ్బంది. తదితరలు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో అక్రమ కేసులు:టిడిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని కేపీ అగ్రహారం పంచాయతీ పరిధిలో జాండ్లపేట గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి టిడిపి నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ డిఎల్డిపి చైర్మన్ ఆకల తిరుమల మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అక్రమ కేసులు పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ రాలేదని దీంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది అన్నారు. జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కరెంట్ చార్జీలు బస్సు చార్జీలు, నిత్యవసర వస్తువులు పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రావ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి జనార్దన్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ బీగాల, బూతు కన్వీనర్లు కాంతారావు బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, మాజీ పార్టీ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, సాంబశివ నాయుడు ప్రసాద్, చందాని, గిరీష్, నాగరాజు, సురేష్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సెంటు భూమి సాగులో రావాలి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు:జిల్లాలో క్షేత్ర స్థాయిలో పంట సాగుకు అనుకూలించే ప్రతి సెంటు భూమిలో రైతు సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ తెలిపారు.మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళికృష్ణ తో కలసి, ఏడి లు, ప్రకృతి వ్యవసాయం డిపిఎంఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతు లాభసాటి వ్యవసాయం చేసేందుకు అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో రైతులకు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు కలరని, వీరందరూ రైతులకు సకాలంలో పంట సాగుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు . సాగుకు అనుకూలమైన భూమి ఒక సెంట్ కూడా ఖాళీ లేకుండా రైతు సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. సబ్సిడీ తో వేరు సెనగ విత్తనాలు పొందిన రైతులు వాటిని సాగుకు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న ఎరువులు, విత్తనాలు ఇతరత్రా సేవలను పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. జిల్లాలో పొలంబడిలో భాగంగా కేటాయించిన లక్ష్యాన్ని మించి చేపట్టాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులకు అవసరమైన శిక్షణ ను నిర్వహించాలని, వారు పండించే పంటలకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే అంశాల పై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశం లో ఏడిఏ వాసు, డిడిఏ సాయిల్ కన్జర్వేషన్ హబీబ్ బాష, ఏడి లు శివకుమార్, ఉమ, అన్నపూర్ణ దేవి, సౌభాగ్య లక్ష్మి, దీక్షా కుమారి, నాగ పద్మిని, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి కల్పన కోసం పీఎంఈవై సబ్సిడీ రుణాలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో ఉన్న మహిళా సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పి ఎం ఈ వై కింద రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తున్నారనీ డి ఆర్ డి ఏ జిల్లా పిడి తులసి పేర్కొన్నారు పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు వెలుగు ఏపిఎం రవికుమార్ ఆధ్వర్యంలో రుణాలపై మహిళలతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిఆర్డిఏ జిల్లా పిడి తులసి మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమలను మహిళా మణులు ఏర్పాటు చేసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 35 శాతంసబ్సిడీ పై ఒక లక్ష నుండి పది లక్షలు వరకు రుణాలు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు ఎస్సీ ఎస్టీలకు 40 శాతం వరకు సబ్సిడీలు లభిస్తాయని తెలియజేశారు ఆసక్తి గలవారు వారు వారు చేసే చేతి వృత్తుల పైన బ్యూటీ పార్లర్లు ఇటుక తయారీ టైలరింగ్లు పిండి వంటలు వీటన్నిటిపై రుణాలు పొంది వాటిని తయారు చేసుకుని విక్రయించుకొని అధిక ఆదాయాలు సంపాదించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు మరి కొంతమందికి ఉపాధి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది రుణాలు పొందిన వారు బ్యాంకు నిర్ణీత సమయంలో రుణాలు బ్యాంకుకుచెల్లించాలనీ ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించండి

విశాలాంధ్ర - కార్వేటిన గరం : కార్వేటినగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా దే సందర్భంగా మంగళ వారం ఎంపీపీ లతబాలాజీ జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాజును శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ముఖ్య పాత్ర వహించారన్నారు. ఎప్పుడు రోగులు వచ్చిన వైద్యధికారులు అందుబాటులో ఉండి చికిత్స అందించాలన్నారు. అనంతరం డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో కార్వేటినగరంకు 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు వైద్యాధికారులను, ఆశ వర్కర్లను. ఎంపీపీ లతబాలాజీ సన్మానించారు. వైద్య అధికారులు డాక్టర్ గోపీనాద్ , మహమ్మద్ యుసాఫ్, సర్పంచ్ ధనంజయ వర్మ, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## హాస్పిటల్లో పింఛన్ అందజేత

విశాలాంధ్ర- పాలసముద్రం : మండలంలోని వెంగళరాజు కుప్పం కాలనీ కి చెందిన వసంత అనే మహిళ కిడ్నీ సమస్యలతో చెన్నై జిహెచ్ హాస్పిటల్ చికిత్స పొందు తున్నారు. ఈ కారణంగా ఒకటవ తేదీ పింఛనుకు ఆమె రాలేరు అని తెలుసుకొని వాలంటర్ రాజ్ మోహన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి ఆమెకు చేరవలసిన పింఛన్లు నేరుగా అందజేశారు ఇందుకు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు అతన్ని అభినందించారు.

## తిరుమల భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు లో మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు తిరుమల భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కర్ణాటక రాష్ట్రం నుంచి తిరుమలకు వెళుతున్న 200 మంది భక్తులకు అన్నదానం జరిపి పండ్లు అందజేశారు. ప్రధాన అర్చకులు ప్రతి సంవత్సరం తిరుమల కు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని మరింత ఎక్కువగా చేపట్టి ఎక్కువ మంది భక్తులకు నిర్వహించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## ఎస్టీయూ డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ



విశాలాంధ్ర- చౌడేపల్లి: మండల పరిపాలన భవన సముదాయ ప్రాంగణంలో ఈరోజు మధ్యాహ్నాభోజన విరామ సమయంలో రాష్ట్రో పాధ్యాయసంఘం (ఎస్ టీ యు ) అధ్యక్షులు లింగమూర్తి అధ్యక్షతన మండలప్రజా ప్రతినిధులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, నూతన సంవత్సర 2023 డైరీలు, క్యాలెండర్లు, జీవో పుస్తకములను మండలాధ్యక్షులు గాజుల రామమూర్తి , జడ్పిటిసి సభ్యులు దామోదరరాజు , వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, డైరెక్టర్ యోగానంద, సర్పంచి ఓబుల్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, మండల అభివృద్ధి అధికారి సుధాకర్, మండల విద్యాశాఖాధికారి కేశవరెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డిగారిచేత ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్ టీ యు రాష్ట్రకౌన్సిలర్ బీసాబత్తిని పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ నాయుడు, మండల మహిళాధ్యక్షులు భారతి, గౌరవా ధ్యక్షులు రమణయ్య, ఉపాధ్యక్షులు ఏ వి సుబ్రహ్మణ్యం, గుర్రప్ప, వెంకటస్వామి,రెడ్డప్ప,గంగా ప్రసాద్ రాజు, మండల ఫ్యాక్టో చైర్మన్ రామకృష్ణ, జిల్లా కౌన్సిలర్ శివరాత్రి వీరభద్రయ్య, మోహన్, బి ఎన్ ప్రకాష్, టి.రామకృష్ణ, సురేష్, రవీంద్ర, పుంగనూరు డివిజనల్ కో కన్వీనర్ ఆంజనేయులు కార్యవర్గ సభ్యులు అనిత కుమారి, వేణు గోపాల్, కూరిమి శ్రీనివాసులు , డి టి నాగరాజు, గిరి ,వెంకటరమణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షన్ వారోత్సవాలు

విశాలాంధ్ర- గంగవరం: వైఎస్సార్ పెన్షన్ల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే వెంకేటీగౌడ పాల్గొని 288 మంది లబ్దిదారులకు 2750 చొప్పున పంపిణీ చేశారు. అలాగే మండలంలో ఉన్న ప్రతీ గ్రామ సచివాలయాలకు నూతనంగా ఎన్నిక కాబడిన కన్వీనర్లు,వాలంటీర్ల సమావేశంలో పాల్గొని వారు చెయ్యవలసిన కర్తవ్యాలను తెలియజేయడం జరిగింది.

## ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్లమండలం ఎల్లంకి వారి పల్లె పి .రంగమ్మ తిరుపతి రుయా హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతుండడంతో ఎల్లంకివారిపల్లె బీసీ కాలనీ వాలంటీర్ వెంకటేష్ పింఛన్ నగదును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న రంగమ్మ కు ఆసుపత్రిలో పింఛన్ అందజేయడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర- గంగవరం: మండలంలోని కొత్తపల్లి పంచాయతీ కేంద్రంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డికి అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రచ్చబండ కార్యక్రమానికి మంగళవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ నడిబొడ్డున నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. అనంతరం మాజీ మంత్రి సమక్షంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. బొమ్మనపల్లి కి చెందిన మునేంద్ర, కార్తీక్, జగదీష్, విటలేశ్వర్, గజేంద్ర, సింహాద్రి, రాజబాబు, కిరణ్, గోపాల్, సోము, హరీష్, బాలాజీ లతో పాటు పలువురు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి కండువాలను కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్, వెంకటరమణ రెడ్డి, రాము,హరిబాబు, ప్రసాద్నాయుడు,మురళి,,మొగిలిశ్వర్, మొగిలి రెడ్డి, రవి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొండి

విశాలాంధ్ర - కార్వేట నగరం: భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు సావిత్రీబాయి పూలేను చాత్రోపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్) కళాశాల ప్రిన్సిపాల్ చెంగల్రాజు అన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డైట్ కళాశాలలో ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా, రచయితగా, మహిళా ఉపాధ్యాయులుగా సావిత్రీబాయి పూలే చేసిన కృషిని గుర్తు చేశారు. దాదాపు 125 సంవత్సరాల క్రితం అప్పటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని సావిత్రీబాబు పూలే మహిళా విద్యకు చేసిన కృషి అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి చూపిన బాటలో భవిష్యత్తులో ఉపాధ్యాయులైన చాత్రోపాధ్యాయులు ఉన్నత ఆదర్శాలతో నడుచుకోవాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ సూచించారు. ఆదే విధంగా డైట్ ఆవరణంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో హెచ్ఎం గాజుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

## ప్రజలు అభినందించేలా సేవలు అందించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ అధికారులను ప్రజలు గుర్తించేలా సేవలు అందించాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్య అతిధిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి వారి గుర్తింపు పొందేలా అధికారులు విధులు నిర్వహించాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించి విధిగా సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు ఓరధిగా ఉంటున్న అధికారులు సంక్షేమ పథకాల లబ్ధికి అర్హులైన వారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం చేసి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ , ఉప సర్పంచ్ శాంతి, తహసీల్దార్ అమరన్నాథ్, ఎంపీడీవో మోహన మురళీ. ఈవొ మణి, హరి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పలమనేరు : చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణానికి చెందిన వక్ఫ్‌బోర్డ్ ప్రెసిడెంట్ అమ్మును పలమనేరు మున్సిపాలిటీ చెందిన వక్ఫ్‌బోర్డు జిల్లా సెక్రెటరీ హాజీ ఎస్ మొహిద్దిన్ భాష మంగళవారం పుంగనూరుకు వెళ్లి ఆయన నివాసంలో వక్ఫ్‌బోర్డ్ ప్రెసిడెంట్ అమ్మును పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులతో కలిసి అందరూ కలెక్టర్ హరి నారాయణను కలవనున్నట్లు తెలిపారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డ్ ఆస్తుల పరిరక్షణకు తాము ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని తెలిపారు. వర్క్ బోర్డు ఆస్తులు పరిరక్షించడానికి తాము కృషి చేస్తామన్నారు. తమకు ప్రభుత్వం కల్పించిన కార్యాలయములో కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త పించన్లు మంజూరు

విశాలాంధ్ర - రామకుప్పం మండల పరిధిలో వైయస్సార్ పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సుమారు 220 మందికి కొత్తగా పెన్షన్ లు మంజూరు అయ్యాయని మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మగళవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లో అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి అందజేయడం జరుగుతుందని పెన్షన్ కు అర్హులై ఉండి ఏదైనా కారణంగా పెన్షన్ మంజూరు కాని వారు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లో సంప్రదించాలని సూచించారు కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి వైస్ సర్పంచ్ ఏజాజ్ మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల పరిధిలోని సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ మరియు సిబ్బంది పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## సూచిక బోర్డును ఢీ కొన్న ద్విచక్రవాహనం

### వాహన చోదకుడు పరిస్థితి విషమం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం చీలంపల్లి గ్రామ ఆవరణంలో ఉన్నటు వంటి మలుపు వద్ద పలమనేరు నుండి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు సోమిరెడ్డి (58),రోడ్డు పక్కన ఉన్న బోర్డు ను మంగళవారం సాయంత్రం ఢీ కొనడంతో సోమిరెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నది.తలకు బలమైన గాయం తగిలింది.వీరిద్దరూ రామకుప్పం మండలం దేసినాయనిపల్లి గ్రామ వాసులు గా గుర్తించారు.

## క్రమశిక్షణకు పునాది ఎన్‌సిసి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం :విద్యార్థినీ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం ,క్రమశిక్షణ పెంపొందించదానికి ఎన్‌సిసి తోడ్పడుతుందని బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాతశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాతశాలలో ఎన్‌సిసి క్యాడెట్లకు ఆయన ఉత్తీర్ణత సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి ద్వారా విద్యార్థుల్లో ఉత్తమ భావాలు పెంపొందుతాయని, జీవితంలో ఎదగడానికి ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎన్‌సిసి క్యాడేట్లకు వివిధ రకాల పురస్కారాలను, ప్రోత్సాహకాలను అందజేస్తున్నాయని తెలిపారు. త్రివిధ దళాల్లో చేరాలనుకునే యువతకు ఎన్‌సిసి మహద్వారం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ఎన్‌సిసి అధికారి ప్రసాద్ రెడ్డి, గిరిజ ,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి బహుమతి ప్రధానం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : నెల్లిపట్ల ఉన్నత పాతశాలలో 2021 -22 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి త్రిబుల్ ఐటీ నందు వై.కళ్యాణ్ అనే విద్యార్థి సీటు సాధించినందుకు గాను ప్రోత్సాహకరంగా వారి తల్లిదండ్రులు రఘు నాయకులు దిన్నె గ్రామానికి చెందిన వై. బుజ్జమ్మ, వై రాణ మ్మ లను మంగళవారం సంబంధిత పాతశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.పిల్లవాడికి ప్రోత్సాహకరంగా 6000 రూపాయలు ప్రధానోపాధ్యాయులు బి .రామా రావు గారు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర -పలమనేరు : మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయు రాలుగా కీర్తి గడించిన సావిత్రిబాయి పూలే జయంతినిస్థానిక కళామందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గంగవరం బైరెడ్డిపల్లి మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్ రెడ్డి సాయిలీలలు మాట్లాడుతూ... నేటి ఉపాధ్యాయులు అందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా 15 మంది మహిళ ఉపాధ్యాయులను తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి మరియు లైన్స్ క్లబ్ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.పద్మజ, కలైమతి, ఇందిరా, భువనేశ్వరి, నాగరత్న,మీనాక్షి, సోఫియా రాణి, లూద్ మేరీ, సురేఖ, చంద్రలేఖ శారద, ప్రసన్న కుమారి,షరీన్, సునీతలను,సత్కరించారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పి తులసీనాథం నాయుడు, కార్యదర్శి పుష్ప,ఆనంద్ బాబు,సీతారామయ్య, నరేంద్ర, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, సుదర్శనచారి, బాలసుబ్రమణ్యం, గురుమూర్తి,చిరంజీవి, చంద్రశేఖరయ్య, యేసురత్నం,తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర
## తిరుపతి జిల్లా

## ఘనంగా సావిత్రిబాయి పూలే 192వ జయంతి

విశాలాంధ్ర - నాయుడుపేట :నాయుడుపేట పట్టణమందు మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ముందువైపు ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా అక్కడికి వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి సీమాంధ్ర బీ.సీ.సంక్షేమసంఘం సూళ్లూరుపేట నియోజవర్గం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్ మాట్లాడుతూ, పూలే దంపతుల త్యాగనిరతిని కొనియాడారు భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె గుర్తింపు పొందారని అన్నారు. ఆమె జయంతిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం అధ్యక్షులు సమయపాలెం రామయ్య, కార్యదర్శి బాలాజీ,నాయుడుపేట మండలఅధ్యక్షులు వినుకొండ శివ, నూర్ భాషా అధ్యక్షులు సులేమాన్, నాయుడుపేట టౌన్ అధ్యక్షులు ఆవుల వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు మునిశేఖర్ కమిటీ సభ్యుల హైదర్ అలీ, ప్రసాద్, హరీష్,ముని,తదితరులు హాజరయ్యారు.

## అవినీతికి ముందడుగు అభివృద్ధికి వెనకడుగు వేస్తున్న వైసిపి ప్రభుత్వం

### చంద్రగిరి నియోజకవర్గ తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ వంకి రెడ్డి అశోక్ రెడ్డి

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం: చంద్రగిరి నియోజకవర్గం యర్రావారిపాళెం మండలం కేంద్రంలో మంగళవారం అశోక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉండాలని ఈ ప్రభుత్వంలో మనం వినాశనం అయ్యమని తిరిగి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకుంటేనే మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు అని తెలియజేసారు ఆంధ్రప్రదేశ్ కు పట్టిన ఖర్మ తొలగాలంటే చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రినిచేయాలని కోరారు గతంలో తెదేపా పాలనలో రైతాంగానికి,విద్యార్థులకు, మహిళలకు అందించిన సాయంతో పాటు అభివృద్ధి చేసిన ఎన్నో పనులను వివరించారు. స్థానిక వైసిపి నాయకులు సైతం అక్రమార్జన లో ముందున్నారని అశోక్ రెడ్డి తెలిపారు వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలు దోపిడీ దౌర్జన్యానికి ముందడుగు లో ఉందని అదే అభివృద్ధిలో మాత్రం వెనుకడుగు వేస్తుందని తెలిపారు ఎవరైనా ప్రశ్నిస్తే మాత్రం కేసులుపెట్టి వేధిస్తున్నారని తెలిపారు పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ జగన్ రెడ్డి పాలనలో విసుకు చెందే పరిస్థితి వచ్చిందంటే పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు మనం అందరం ఏకమై వైసీపీ పాలనను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు 2024 లో సీఎం గా చంద్రబాబు నాయుడును గెలిపించడమే మన అందరి ధ్యేయంగా ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు దేశి రెడ్డి రఘునాథ ప్రధానకార్యదర్శి మహేష్ నాయుడు రాష్ట్ర బిసి సాధికారత సమితి కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

## దెబ్బ తిన్న రోడ్లు మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర -చంద్రగిరి: వర్షాలకు దెబ్బతిన్న కాజ్ వేలను పునర్నిర్మాణం చేపట్టాలని తిరుపతి రహదారులు భవనాల శాఖ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి,డివిజనల్ ఇంజినీర్ సూర్యనారాయణ రెడ్డి కి చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చినబాబు అధికారుల దృష్టికి 2021 నవంబర్ నెలలో సంభవించిన భారీ వర్షాలు కారణంగా కళ్యాణి డ్యాం గేట్లు ఎత్తడంతో స్వర్ణముఖి నది ఉదృతంగా ప్రవహించి చిగురువాడ దగ్గర కాజ్ వే,తనపల్లి దగ్గర రెండు కాజ్ వేలు, తిరుచానూరు దగ్గర కాజ్ వే పూర్తిగా కొట్టుకు పోవడంతో తాత్కాలికంగా కాజ్ వేలు ఏర్పాటు చేసినా కాని ఈ కాజ్ వేల పై పూర్తిగా గుంతలు మయంతో ప్రజలు రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. అదేవిధంగా రామచంద్రాపురం మండలం పరిధిలోని రాయలచెరువు నీరు ఉదృతంగా నక్కలవంక ప్రవహించే గ్రామాలైన నెన్నూరు,పాతకందులవారి పల్లె,కెకెవి పురం ,పాడిపేట వద్ద లో లెవెల్ కాజ్ వేలు దెబ్బ తిన్నాయని,ఈ ఈ ప్రదేశాలలో కూడా రాకపోకలు కొనసాగించడానికి గతంలో తాత్కాలిక మరమ్మత్తులు ఏర్పాటు చేసారని వారి దృష్టికి తీసుకొచ్చారు. తిరుపతి బైపాస్ రోడ్డు దగ్గర తనపల్లి క్రాస్ నుండి చల్లావారి పల్లి వరకు, రామచంద్రాపురం నుండి నెన్నూరు వరకు, రాయలచెరువు నుండి తిమ్మరాజు పల్లి మీదుగా నెత్తకుప్పం వరకు గ్రావెల్ ,గుల్ల ట్రిప్పర్లు రాత్రింబవళ్లు తిరగడంతో ఎక్కడి అక్కడ రోడ్లు చిద్రమైపోయాయని, పూర్తిగా గుంతల మయంగా మారిపోయాయని,దీనికి తోడు రోడ్లుకు ఇరువైపులా ముళ్ళ కంపలు పెరిగిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఇంజనీరింగ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లారు . ఈ విషయాలన్నీ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకనాధ నాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే 192వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -చంద్రగిరి: మంగళవారం చంద్రగిరి స్వమాక్స్ స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం లి కార్యాలయం నందు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ సీఈవో ఎస్. విశ్వనాథ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు భారత దేశంలో ఉన్న పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. స్త్రీల అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే ఆమె చిన్నతనంలో పెళ్లి చేసుకున్న తన భర్త ప్రోత్సాహంతో ఇంట్లోనే విద్యను అభ్యసించారు ఆమె పాఠశాలను నడిపే రోజుల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు అయినా పట్టు విడవక మహిళల కోసం ఆమె జీవితకాలంలో దాదాపు 52 పాఠశాలలను ప్రారంభించారు స్త్రీల సాధికారత కోసం కృషి చేశారు ఈ కార్యక్రమంలో స్వమాక్స్ సిబ్బంది రామనాథ రెడ్డి,రవి, కౌశల్య, సుబ్రహ్మణ్యం, వినోద్, హరికృష్ణ, విజయ్, అంజి, ఉమాదేవి, ప్రశాంత్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

## ఆశాకార్మికుల మహసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చిల్లకూరు: ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆశా కార్మికుల ప్రథమ మహసభ తిరుపతి జిల్లా, పుత్తూరు లో జనవరినెల 10వతేది నిర్వహిస్తున్న సందర్భంగా కరపత్రాలను మంగళవారం మండల పరిదిలోని చింతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా సహయకార్యదర్శి విడుదల చేశారు. శివకుమార్ మాట్లాడుతూ కరోన కష్టకాలంలో ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలకపాత్ర పోషించిన ఆశా కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సచివాలయం ఉద్యోగులతో సమానంగా సెలవులు మంజూరు చేయాలని, గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం ఇవ్వాలని , పని భారాన్ని తగ్గించాలని, ఆశాల సచివాలయాల బదిలింపు మానుకోవాలని, ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ జరిగే సభకు ఆశాలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు సీహెచ్ ప్రభాకర్, జి శశికుమార్ , రాజేశ్వరి, ఆశా వర్కర్స్ ప్రసన్న, పెంచలమ్మ , సునీత, రాజమణి పాల్గొన్నారు.

## నూతన సామాజిక భద్రతా ఫించన్లు పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిదిలోని 31గ్రామ పంచాయతీలకు సంబంధించి నూతనంగా ప్రభుత్వం విడుదల చేసిన 234 ఫించన్లను మంగళవారం యంపిడివో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వృద్ధులకు 95, వితంతువులకు 77, వికలాంగులకు 26, గీత కార్మికులకు 15, మత్స్యకారులకు 14, డప్పు కళాకారులకు 6, ఒంటరి మహిళల 1 మొత్తం 234 మందికి ఈ దఫా ఫించన్లు వచ్చాయని యంపిడివో విష్ణు చిరంజీవి తెలిపారు. జడ్పీటీసీ మన్నెం శ్రీనయ్య, వైస్ యంపిపి పోలుబోయిన చెంగయ్య , తిప్పగుంటపాళెం పిఏసిఎస్ ఛైర్మన్ రాజనేని పిచ్చయ్యనాయుడు , వేళ్లపాళెం సర్పంచి రావుల వేంకటేశ్వర్లు , బూదనం మైలాం శ్రీనివాసులు రెడ్డి, ఒబ్బాయి శివ , కలవకొండ ఉడతా శీనయ్య , కడివేదు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వాదశి సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం

విశాలాంధ్ర -తిరుపతి : వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలో మంగళవారం తెల్లవారుజామున స్వామివారి పుష్కరిణి తీర్థ ముక్కోటి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ ను స్వామి పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# మాడ వీధుల్లో భూగర్భ విద్యుత్ :ఎమ్మెల్యే

### అంచనా వ్యయం రూ.8కోట్లు -భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణం చతుర్మాడ వీధుల్లో భూగర్భ విద్యుత్ లైన్లు వేయాలని నిర్ణయించారు. రూ.8కోట్ల అంచనాతో చేపడుతున్న ఈ పనులకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. భూగర్భ విద్యుత్ లైను ఏర్పాటుకు అయ్యే ఖర్చులో ముక్కంటి ఆలయం రూ.2కోట్లు, విద్యుత్ శాఖ రూ.6కోట్లు భరించనున్నారు. మాడవీధుల్లో భూగర్భ విద్యుత్ లైను ఏర్పాటు కోసం ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. ఈ భూమి పూజ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధు మాట్లాడుతూ... శివయ్య ఆశీస్సులతో మాడ వీధుల్లో భూగర్భ విద్యుత్ లైను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలోగా 40 రోజుల వ్యవధిలో ఈ పనులు పూర్తి చేయిస్తామన్నారు. భూగర్భ విద్యుత్ నిర్మాణానికి సహకరిస్తున్న మాడ వీధుల వ్యాపారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేర అండర్ ఫోర్ కేబుల్ పనులు జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, వైసీపీ నేతలు గుమ్మడి బాలకృష్ణయ్య, లోకేష్ యాదవ్, చంద్రయ్య శెట్టి, ఉత్తరాజి శరవణ, కంఠా ఉదయ్ కుమార్, నాని, నంద, సుమతి, సునీత సింగ్, మున్నా, జయశ్యాం, శ్రీవారి సురేష్, కంచి గురవయ్య, పీఎం చంద్ర, చింతామణి పాండు, సైన్నీరు కుప్పం శేఖర్, లెనిన్ బాబు, పసల కృష్ణయ్య, బాబు, షబ్బీర్, శంకర్, గిరి గౌడ్, భాస్కర్, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా జగనన్న ఇళ్ల నిర్మాణాలు:సిపిఐ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రజాప్రతినిధులు, హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయని సిపిఐ నాయకులు ఆరోపించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని చిందేపల్లి లేఔట్ జగనన్న కాలనీని సిపిఐ పార్టీ జిల్లా నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యంతో అసంపూర్తిగా కరగాల్లకి, గోడలకే పరిమితమైన జగనన్న కాలనీ అన్నారు. ఈ కాలనీని నిర్మించేందుకు 172 ఎకరాలలో సుమారు ఆరువేల మందికి ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం తీసుకుందని, కానీ ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదన్నారు. హౌసింగ్ అధికారులు నిర్లక్ష్యం జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు శాపంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అయిపోయిం దన్నారు. ఇక రెండు సంవత్సరాల కైనా ఈ లేఔట్ లో ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మాణాలు జరగవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, హౌసింగ్ అధికారులు చొరవ తీసుకుని లబ్ధిదారులకు ఇల్లు నిర్మించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య, కేతారి రాధాకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు శివ, కార్తీక్, ఎఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లికార్జున్, మహేంద్ర పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని 21 వ వార్డు నందు టిడిపి నాయకులు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను 21వ వార్డు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు ఇన్చార్జులు మహమ్మద్, మీర్జా, చంద్రమౌళి నాగమ్మ, సాజిద్ , ఖాదర్ బి, కంఠ రమేష్, రేణుకమ్మ ,శ్రీలక్ష్మి దుర్గమ్మ షాకీర్ అలీ, ఆర్ముగం, ప్రకాష్ నాయుడు, నెమలూరు సుబ్రహ్మణ్యం, బషీర్, సుబ్బయ్య సుబ్రహ్మణ్యం మనీ యాదగిరి, కాసరం రమేష్, షాజహాన్, ఖాదర్ బాషా, డి వి నారాయణ, అస్మత్,గోపి, మిన్నల్ రవి, వజ్రం కిషోర్, ఆర్ముగం,దొరబాబు, ఎం ఎస్ రెడ్డి,మురళి, కె.వి ప్రతాప్, జిలాని భాష, అస్మత్, చాంద్ భాషా, రామకృష్ణ యాదవ్, సన్నీ, కోబాక లక్ష్మణ్, సురేష్ నాయుడు, రవీందర్ నాయుడు, ముని రాజా యాదవ్, బాబు రెడ్డి, పురుషోత్తమ నాయుడు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, 21 వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆశా కార్మికుల మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -తిరుపతి : జిల్లా గౌరవ అధ్యక్షులు జే రామచంద్రయ్య పిలుపు ఏఐటీయూసీ అనుబంధం ఆశ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జనవరి 10వ తేదీన పుత్తూరు పట్టణం నందు మొదటి మహాసభ జరుగుతుందని ఈ మహాసభను జిల్లాలో ఉన్న ఆశ వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని భవిష్యత్ కార్యక్రమం రూపొందించాలని ఆశా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆశ వర్కర్లను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ మహాసభలో సుదీర్ఘంగా చర్చించి సమస్యలు పరిష్కార కోసం భవిష్యత్ కార్యచరణ రూపకల్పన చేస్తామని తెలిపారు కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి మహేష్ ఆశా కార్మికులు సుధారాణి నవనీత భాగ్య తదితరులు పాల్గొన్నారు

## దళిత గ్రామాల్లో డిహెచ్‌పిఎస్ జిల్లా సమితి బృందం

విశాలాంధ్ర -తిరుపతి : దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వడమల పేట మండలంలో దళిత గ్రామాల్లో డి హెచ్ పి ఎస్ జిల్లా సమితి బృందం పర్యటించారు డి హెచ్ పి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు జే రామచంద్రయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య వీరిద్దరూ మాట్లాడుతూ దళిత గ్రామాల్లో తరాలు గడిచిన ఇప్పటివరకు స్మశాన వాటికలు లేకపోవడం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. చనిపోయిన సామాన్య కూడా తీసుకు వెళ్లడానికి దారి లేక పూడ్చుకోవడానికి స్థలం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కోనేరు రంగారావు సిఫార్సును అమలు చేయాలని ప్రతి దళిత గ్రామాల్లో అధికారులు సందర్శించాలని సమస్యను పరిష్కరించాలని కోరారు. గొల్లపల్లి ఎల్లం కండ్రిగ ఫాతిరేడు వడమల పేటదళిత గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్ ,దళిత పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగభూషణం ,జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథం, డి మహేష్ గ్రామస్తులు వాసు, వినోద్, వెంకట ముని పాల్గొన్నారు.

## ఎస్టీయూ కేలండర్‌లు ఆవిష్కరణ

విశాలాంధ్ర -తిరుపతి : 2023 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నూతన డైనందిని, కాలమాన పట్టికలను జిల్లా సంయుక్త కలెక్టర్ బాలాజి ఛాంబర్ లోనూ మరియు తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి,రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ కన్నయ్య, ఎస్టీయూ నాయకులు రమణారెడ్డి, రమాదేవి, భాగ్యలక్ష్మి, గుమ్మడి మురళి, వేణుగోపాల్, వెంకటేశ్వర రెడ్డి, నర్సింహులు, మునిశేఖర్,జయచంద్రారెడ్డి, హమీద్ బాష, మల్లికార్జున్, వాసు, నాగరాజు, విజయశేఖర్ రెడ్డి, డాక్టర్.రవి, వెంకటధర్మ, చంద్రశేఖర్ రెడ్డి , బి.నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో సినిమా ఆడిషన్స్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: తిరుపతిలో వైష్ణవి మూవీ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నూతన నటీనటుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఆ సినిమా నిర్మాత జక్కా లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఓ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 4,5 తేదీలలో నూతన నటీనటుల ఎంపిక నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వారి టాలెంట్ ని బట్టి సినిమా అవకాశాలు ఇస్తామని తెలియజేయడం జరిగినది. ఈ అవకాశాన్ని సినిమా రంగంలో కొత్తగా రాణించాలనుకున్న వారికి ఇది గొప్ప సువర్ణ అవకాశంగా భావించి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 99896 62687 ,8885789259 నంబర్స్ ను సంప్రదించాలని అదేవిధంగా ఆడిషన్స్ జరుగు స్థలం ఓరియన్ హోటల్ వెనుక టెంపుల్ వాలే రిసార్ట్స్, కపిల తీర్థం రోడ్డు, తిరుపతి లో ఆడిషన్స్ నిర్వహించబడునని తెలియజేశారు.

### పునబక మల్లికార్జున్ మృతదేహానికి
## నివాళులు అర్పించిన నెలవల

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని పునబాక గ్రామంలో మల్లికార్జున్ మృత దేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం టిడిపి కార్యకర్త పనిచేసే తన పనిను సక్రమంగా నిర్వహించిన మల్లికార్జున హఠస్మాత్తుగా మరణించడం టిడిపికి తీరంలోటని నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. వీరి వెంట మండల తెలుగు రైతు విభాగం అధ్యక్షులు వేలూరు తులసి హరి నాయుడు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పునబాక పోలయ్య తిరుపతి పార్లమెంటు కార్యదర్శులు వేలూరు రమణయ్య అమాస శివకుమార్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆబోతుల సత్యనారాయణ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తాళ్ల యుగంధర్ ఉన్నారు.

## పేదల పింఛన్ల తొలగింపు అన్యాయం : టిడిపి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి రూరల్ : వైసిపి ప్రభుత్వం కుంటి సాకులు చూపి, కరెంటు బిల్లుతో ముడిపెట్టి పేదల పింఛన్లు తొలగించడం అన్యాయమని టిడిపి నాయకులు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం సాయంత్రం ఉదమలపాడు పంచాయతీ పరిధిలో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి, పార్టీ జిల్లా అధికారప్రతినిధి రంగినేనీ చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తిరోగమన విధానాలను ప్రజలకు టిడిపి నాయకులు తెలియజేశారు. వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటింటికి వెళ్లి టిడిపి నాయకులు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రజలు తమ పడుతున్న ఇబ్బందులను నాయుకుల దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం కుంటిసాకులతో పేదవారికి అందుతున్న పింఛన్లను ఆపేస్తున్నారని, రైతులకు కావాల్సిన యూరియా సైతం మార్కెట్లో దొరకడం లేదని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్రాంతి కానుక ఇచ్చి ప్రతి పేదవాడు సంతోషంగా పండగ చేసుకునే అవకాశం ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రజలు పడుతున్న ఇబ్బందులు నాయుకుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కృష్ణయాదవ్, యూనిట్ ఇంచార్జి సతీష్ , తెలుగు యువత మండల ప్రధానకార్యదర్శి వీరిశెట్టి.సుబ్బు రాయల్, సుబ్రమణ్యం నాయుడు, నరసయ్య, పార్టీ నాయకులు బలరామయాధవ్, వేంకటముని, మురళి రెడ్డి, మంగాలపురి వెంకటయ్య, పెనుబాక కృష్ణమనాయుడు, పవన్ రాయల్, మహేంద్ర, కన్నలి గురవయ్య, మహమూద్, మురగయ్య, దశరథ, ఎం. వేంకటముని, శివయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పరిపాలనదక్షుడు చంద్రబాబుకు మద్దతు పలికాలి

విశాలాంధ్ర- చిల్లకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సమర్థుడైన పరిపాలనా సామర్థ్యం కలిగిన నారా చంద్రబాబు నాయుడు నాయకుడుగా ఉండాలి అని ఆయనకు, తెలుగుదేశం పార్టీకీ మద్దతు పలికి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర రెడ్డి మంగళవారం తిక్కవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ప్రకటించారు. నిత్యావసారాల ధరలను రాష్ట్రప్రభుత్వం నియంత్రణ చేయలేక పోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని రకాలుగా విఫలం కావడంతో ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నేలటూరు చిరంజీవి, నాయకులు వాదనాల శ్రీనివాసులు, మేకల కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గారా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకన్న ఆలయంలో చక్ర స్నానం

విశాలాంధ్ర -చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని కళ్యాణ వెంకటేష్ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలు దర్శించుకోవడంతో మంగళవారం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. ద్వాదశమి పురస్కరించుకొని ఆలయంలో వేదమంత్రాల నడుమ కళ్యాణ వెంకన్నకు స్నాపన తీరం జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు చక్రత్తాళ్వార్ కు శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.

## గ్రామ సభ

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలం దివ్వవ చావాలి సచివాలయంలో జల జీవన్ మిషన్ కు సంబంధించిన గ్రామ సభ జరిగింది.గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యం ద్వారా మన గ్రామాన్ని త్వరగా అభివృద్ధి చేసు కోవచ్చు.ప్రతి ఒక్కరూ పంచాయతీ వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు.రూరల్ వాటర్ సప్లయి ఏ ఇ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీహరి మరియు సోషల్ డెవలప్ మెంట్ ఎక్స్పర్ట్ నాగార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జల జీవన్ మిషన్ ద్వారా 2024 నాటికి ప్రతి ఇంటికి కొళాయి ద్వారా తాగునీరు అందించేందుకు తలపెట్టిన జల్ జీవన్ మిషన్ అసలు ఉద్దేశం.ఈ గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఉన్నాయి మరియు స్వచ్ఛమైన త్రాగు నీరు అందిస్తున్నాము.పరిశుభ్రత పరిరక్షణ కోసం పూర్తి స్థాయిలో మీరందరూ పాటించడంతోనే పూర్తవుతుందని వివరించారు.అన్ని రకాల మౌలిక వసతులు మరియు జల వనరులు గ్రామంలో సంవృద్ధిగా ఉన్నాయి కనుక ఈ గ్రామాన్ని హర్ ఘూర్ జల్ విలేజ్ గా ప్రకటించడం జరిగిందన్నారు.నీరు సామాజిక సంపద దాని పరిరక్షణ మనందరి బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రైజస్ ఐ ఎస్ ఎ లు ముని రామయ్య,శివ,మస్తాన్ మరియు ఇంజనీరింగ్ అసిస్టంట్,సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు సుదర్శన హోమం

విశాలాంధ్ర- చంద్రగిరి:తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయం సమీపంలోని నారాయణి గార్డెన్ లో రేపటి నుంచి కల్వకొలను చిత్తరంజన్ దాస్ స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో హోమ యజ్ఞాలు జరుగుతాయని ఆ సంస్థ పీఠాధిపతి గురూజీ రామచంద్ర మూర్తి అన్నారు. మంగళవారం నారాయణి గార్డెన్ సమీపంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ మహాలక్ష్మీ మహా సుదర్శన హోమ సహిత శతకోటి గాయత్రీ మహా మంత్ర జప యజ్ఞం జనవరి 4వ తేదీ నుంచి మూడు రోజులపాటు అనేకమంది వేద పండితులు ద్వారా నిర్వహిస్తామన్నారు. ఇగ్నే హేమాల ద్వారానే భగవంతుడు ప్రతి రూపం సృష్టించబడిందని, యజ్ఞల ద్వారా సకల సంపదలు కలుగుతాయి అన్నారు. ప్రపంచ శాంతి, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు అందరికీ మేలు జరిగేటట్లు ఈ హోమాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఈ హోమాలకు ప్రముఖ పీఠాధిపతులు హాజరవుతారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో నిర్వహించే నిర్వహణ బృందం పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సావిత్రిబాయి పూలే 192జయంతి వేడుకలను మంగళవారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని బాలికోన్నత పాఠశాల నందు ఘనంగా జరుపు కున్నారు. ఉపాధ్యాయునిలు ,విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ సరళ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గురించి విద్యార్థులకు వివరించారు. భారత దేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా ఆమె గుర్తింపు పొందింది అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని రాళ్ళ జానకి రెడ్డి, జి .సరళ, రాజేశ్వరి ,స్వర్ణ భారతి, మేరీ, ఉషా, మాధవి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం నందు మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కె రవీంద్రనాథ్ అధ్యక్షతన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి చేతుల మీదుగా జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రోసనూరు రామచంద్రయ్య, సురేష్, చంద్రయ్య ఎస్ టి యు కార్యవర్గం సభ్యులు పట్టాభి, దేవేంద్ర, జగన్నాథం, శారద, కోమల, జయ ప్రకాష్ ,కులశేఖర్ బత్తయ్య ,తిరుమలరావు, చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని గంగిరెడ్డి కాలనీ వద్ద భారత తొలి మహిళా ఉపాధ్యాయని,సావిత్రిబాయి పూలే 192 వ జన్మదినం సందర్భంగా నివాళులు అర్పిస్తున్న ఆంధ్రప్ర దేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి మాట్లాడుతూ. నేడు సావిత్రి బాయి జయంతిలి తొలి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే సమస్యలపై మడమ తిప్పని పోరాటమే ఆమె ధీరత్వం, ఆకలిగొన్న వారికి కడుపు నింపడమే ఆమె ఆరాటం, సమాజంలో అసమానతలు తొలగించడమే ఆమె లక్ష్యం. అక్షర సమాజం ద్వారా సమాజ అభ్యున్నతే ఆమె జీవిత ధ్యేయం. పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి, కుల వ్యవస్థ పునాదులను పెకలించి శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన ధీశాలి. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి.నదియా .ప్రమీల, విజయ, హరిత.అఖిల .పార్వతి .అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర - ఏర్పేడు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏర్పేడు జడ్పీ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసిఘన నివాళి అర్పించారు. పాపా నాయుడుపేట జడ్పీ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాపా నాయుడుపేట సర్పంచ్ శ్రీమతి లలిత కరుణ గారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతోకలిసి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో తంబ సుబ్రహ్మణ్యం, ఆదర్శ సేవా సంస్థ వ్యవసా యకులు ఐతేపల్లి గురునాథం, ఆదర్శ సేవా సంస్థ జిల్లా ప్రెసిడెంట్ బోనుపల్లి చెంగల్రాయులు, ప్రజా ప్రగతి ట్రస్ట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, సుభాష్ చంద్రబోస్,టి.సునీత మురళి పిటి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.